పత్రికాప్రకటన కాకినాడ, 11.1.2021

కోవిడ్-19 నిరోధక వ్యాక్సిస్ పంపిణీకి జిల్లాలో గుర్తించిన 190 కేంద్రాలన్నిటిలో మంగళవారం డ్రై రన్ కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో కోవిడ్-19 వ్యాక్సిన్ పంపిణీ పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్-19 వ్యాక్సిన్ పంపిణీకి చేపట్టిన ఏర్పాట్లు, సంసిద్దతల పరిశీలనకు ఇప్పటి వరకూ రెండు విడతల డ్రైరన్ కార్యక్రమాలను నిర్వహించామని, వాటిలో గుర్తించిన చిన్నచిన్న గ్యాప్ లను చక్కదిద్ది, మంగళవారం అన్ని పంపిణీ కేంద్రాల పరిధిలో మరో విడత డ్రైరన్ నిర్వహించాలని ఆదేశించారు. వైద్యఆరోగ్య శాఖతో పాటు వ్యాక్సిన్ పంపిణీ కార్యాచరణలో పాల్గొంటున్న పోలీస్, రెవెన్యూ, మున్సపల్, పంచాయితీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది అందరూ ఈ డ్రై రన్ లో తప్పని సరిగా పాల్గోవాలని ఆదేశించారు. వ్యాక్సిన్ పంపిణీ ప్రక్రియ ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభించే సూచన నేపధ్యంలో జిల్లాలోని 190 కేంద్రాలను అన్ని ఏర్పాట్లతో సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. మండల స్థాయి అధికారులు అన్ని కేంద్రాలలో నిర్ధేశిత ప్రామాణిక ఏర్పాట్లతో పాటు నిరంతరాయ విద్యుత్, శానిటేషన్ అంశాలు విధిగా ఉండేట్లు చూడాలని, ప్రత్యేక అధికారులు ఒక్కక్కరూ కనీసం 10 కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ధేశానుసారం కోవిడ్-19 నియంత్రణలో పాల్గొంటున్న ఫ్రంట్ లైన్ హెల్త్ వర్కర్లకు తొలివిడత వ్యాక్సిన్ పంపిణీ నిర్వహించేందుకు వారందరి డేటాను 12వ తేదీ లోపున ఆన్ లైన్లో నమోదు పూర్తి చేయాలన్నారు. అలాగే రెండవ విడతలో వ్యాక్సిన్ పంపిణీ చేసే పోలీస్, శానిటేషన్ సిబ్బంది డేటాను ఈ నెల 21వ తేదీలోపున నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.

## కోవిడ్ వ్యాక్సిన్ అత్యంత సురక్షితం -

కోవిడ్-19 నిరోధానికి పంపిణీ చేస్తున్న వ్యాక్సిన్ అత్యంత సురక్షితమైనదిగా నిరూపితమైనదని, టీకా ఇచ్చినపుడు అతి తక్కువ మందిలో దాదాపు 10వేలలో ఒకరికి చిన్నచిన్న దుష్పరిణామాలు అరుదుగా ఎదురైయ్యే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యాక్సిన్ పంపిణీ చేసిన వారిని అదే కేంద్రంలో ఏర్పాటు చేసిన అబ్జర్వేషన్ రూమ్ లో 30 నిమిషాల పాటు వైద్య పరిశీలనలో ఉంచిన పిమ్మట పంపాలని అధికారులకు సూచించారు. ఎవరికైన టీకా వేసిన చోట నొప్పి, వాపు, దద్దుర్లు, ఎరుపుదనం, తేలికపాటి జ్వరం, తల త్రిప్పు వంటి లక్షణాలు కనిపించినా ఏ మాత్రం ప్రమాదకరం కాదని, అవి కలిగిన వారికి వెంటనే అదే కేంద్రంలో వైద్య సహాయం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, అలాగే సమీప సామాజిక ఆరోగ్య కేంద్రాలలోను, ఏరియా ఆసుపత్రులు, జిల్లా కేంద్ర ఆసుపత్రులలో కూడా ఈ వైద్య సహాయం అందించాలన్నారు. ఈ సేవలు అందించే ఆసుపత్రులు, సి హెచ్ సి వైద్యాధికారుల ఫోన్ నెంబర్లను అన్ని పంపిణీ కేంద్రాలలో ప్రదర్శించడంతో బాటు, కరపత్రాల ద్వారా అందరికీ తెలియజేయాలన్నారు. తక్షణ వైద్య సహాయ సమాచారాల కొరకు జిల్లా కోవిడ్-19 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన 0884-2333466, 0884-2333488 లు, హెల్ప్ డెస్క్ నెంబర్లు 0884-2302094 లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే అత్యవర సేవల కొరకు 108 వాహనాలను అయా పంపిణీ కేంద్రాలకు టై అప్ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) , బి.రాజకుమారి, కాకినాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐటిడిఏ పిఓలు ప్రవీణ్ ఆదిత్య, ఎ.వెంకటరమణ, అడిషనల్ ఎస్పి కరణం కుమార్, డిఆర్ఓ. సిహెచ్.సత్తిబాబు, డిఎంహెచ్ఓ డా.కెవిఎస్ గౌరీశ్వరరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఎం.రాఘువేంద్రరావు టాస్క్ ఫోర్స్ కమిటీలోని జిల్లా అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ జారీ)